ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 26.11.2024 సమయం 1905 గంటలు

ముఖ్యాంశాలు

- రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు, ఆదర్శాలను పౌరులు తమ ప్రవర్తనలో చేర్చుకోవాలని రెండు వేల నలభై ఏడు నాటికి వికసిత్ భారత్ అనే జాతీయ లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.
- బంగ్లాదేశ్లో హిందువులు ఇతర అల్ప సంఖ్యాక వర్గాల భద్రత ఉండేలాగా చూడాలని మన దేశం బంగ్లాదేశ్ ను కోరింది. శాంతియుతంగా సమావేశాలు జరిపేందుకు భావ ప్రకటనకు వారికి కలహక్కును కాపాడాలని కూడా మన దేశం విజ్ఞప్తి చేసింది.
- జియో స్పేషియల్ డేటాను ప్రజలకు సేవల్లో మెరుగుదలకు ఉపయోగిస్తున్నట్లు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు.
- సయ్యద్ మోడీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2024 ఈరోజు లక్నోలో ప్రారంభమైంది.

PRESIDENT CONSTITUTION DAY:

రాజ్యాంగంలో పొందుపరిచిన విలువలు, ఆదర్శాలను పౌరులు తమ ప్రవర్తనలో చేర్చుకోవాలని రెండు వేల నలభై ఏడు నాటికి వికసిత్ భారత్ అనే జాతీయ లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు. ఈరోజు రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా న్యూఢిల్లీలో సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ ద్రౌపది ముర్ము మన రాజ్యాంగం ఒక సజీవమైన ప్రగతిశీలకమైన పత్రం అని దీని ద్వారా మన దేశం సామాజిక న్యాయం సమ్మిళిత అభివృద్ధి అనే లక్ష్యాలను చేరుకుంటుందని చెప్పారు. రాజ్యాంగం ప్రకారం ప్రభుత్వం శాసన వ్యవస్థ న్యాయ వ్యవస్థ కలిసి పనిచేసి సామాన్య ప్రజల

జీవనాన్ని మెరుగుపరచాలని ఆమె చెప్పారు. సమాజంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ఇటీవల సంవత్సరాల్లో అనే చర్యలు తీసుకుందని ముఖ్యంగా బలహీన వర్గాల కోసం ఎన్నో చర్యలు తీసుకుంటుందని చెబుతూ పేదలకు తమ సొంత ఇల్లు లభిస్తున్నాయని దేశంలో అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాలను అభివృద్ధి పరుస్తున్నారని ఆమె అన్నారు లోక్సభ రాష్ట్ర శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించి నారీ శక్తి వందనం అదినీయం, ఆమోదం పట్ల హర్షం ప్రకటిస్తూ దీనివల్ల మహిళా సాధికారతలో ఒక కొత్త శకం ప్రారంభమైందని రాష్ట్రపతి అన్నారు. భారత రాజ్యాంగ పీఠికలో పేర్కొన్న న్యాయం స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ప్రజలందరికీ సమానంగా అభివృద్ధి సాధించేందుకు అవకాశాలు కల్పిస్తాయని సమాజంలో పరస్పర సంక్షేమం కోసం కృషి చేసేందుకు వీలు కల్పిస్తాయని రాష్ట్రపతి అన్నారు జిఎస్టి నిబంధనల అమలు జాతీయ ఓబీసీ కమిషన్ కు రాజ్యాంగ హోదా కల్పించడం పార్లమెంటులో మూడు కొత్త నేర చట్టాలను ఆమోదించడం అనేది మైలురాళ్ళని అంటూ ఈ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నందుకు పార్లమెంట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు తన కొత్త ఆలోచనలతో భారత్ బౌగోళికంగా కొత్త గుర్తింపు సాధిస్తుందని ప్రపంచంలో ప్రధాన అర్థ వ్యవస్థ అయిన భారత విశ్వబంధు పాత్ర నిర్వర్తిస్తోందని ద్రౌపది ముర్ము అన్నారు. తన ప్రసంగంలో ఆమె 15 మంది రాజ్యాంగ పరిషత్ మహిళా సభ్యులు రాజ్యాంగ రచనలో పోషించిన పాత్రను గుర్తు చేసుకున్నారు. రాజ్యాంగ పరిషత్ సభా దేశంలో అన్ని ప్రాంతాలకు ప్రాతినిధ్యం వహించిందని వచ్చే ఏడాది జనవరి 26వ తేదీన మన దేశం 75వ గణతంత్ర వార్షికోత్సవం జరుపుకుంటుందని, ఇటువంటి సందర్భాల్లో దేశ పౌరులకు భవిష్యత్తు కోసం ఉజ్వలమైన ప్రణాళికలు వేసేందుకు అవకాశం లభిస్తుందని ఆమె చెప్పారు.

ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్ఖడ్ దేశం వార్షికోత్సవ అ జరుపుకుంటున్న సందర్భంగా ప్రపంచంలో అతిపెద్ద అత్యంత చైతన్యవంతమైన ప్రజాస్వామ్యం ఒక మైలురాయిని సాధించినట్లు అయిందని చెప్పారు. భారతదేశంలో చెప్పుకోదగ్గ ఆర్థిక పెరుగుదల పటిష్టమైన మౌలిక సదుపాయాలు విస్తృతంగా డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించడం మొదలైన వాటి వల్ల అంతర్జాతీయ గుర్తింపు లభించిందని భారత రాజ్యాంగం

మన ప్రజాస్వామ్యానికి ఒక దిక్సూచి అన్న విషయాన్ని ఇవి ప్రతిఫలిస్తున్నాయని ఉపరాష్ట్రపతి అన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతూ లోక్సభ స్పీకర్ ఓం బిర్లా భారత రాజ్యాంగం మన దేశ ప్రజల ఎన్నో ఏళ్ల తపస్సు త్యాగం సృజన బలానికి ఫల స్వరూపమని అన్నారు. మూడేళ్ల పాటు శ్రమించిన తరువాత మనదేశంలో వైవిధ్యాలను పరిగణనలోకి తీసుకుని ఒక సూత్రం పైకి తీసుకువచ్చిన అనంతరం రాజ్యాంగాన్ని రూపొందించారని మనదేశంలో సామాజిక ఆర్థిక పరివర్తనానికి రాజ్యాంగం చోధక శక్తిగా నిలిచిందని బిర్లా అన్నారు.

ఈ సందర్భంగా ఒక స్మారక నాణేన్ని తపాలా బిళ్ళను రాష్ట్రపతి విడుదల చేశారు. అనేక పుస్తకాలను కూడా ఈ సందర్భంగా ప్రత్యేకంగా విడుదల చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ, అనేక మంది కేంద్ర మంత్రులు, లోక్సభ, రాజ్యసభలో ప్రతిపక్ష నాయకులు, పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి నేతృత్వంలో భారత రాజ్యాంగ పీఠికను సభలో పఠించారు.

NSD

PM-CONSTITUTION DAY

మన దేశంలో ప్రతి అవసరాన్ని, ఆశయాన్ని కూడా రాజ్యాంగం తీర్చగలిగిందని పౌరులకు ఇది ఒక దిక్సూచిగా వ్యవహరిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా పేర్కొన్నారు. ఈ సాయంత్రం సుప్రీంకోర్టులో రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఆయన ... మన దేశ వర్తమానానికే కాకుండా భవిష్యత్తుకు కూడా రాజ్యాంగం మార్గ దర్శకత్వం కల్పిస్తుందని ఆయన అన్నారు. గత 75 ఏళ్లలో దేశం ముందు ఎటువంటి సవాళ్లు వచ్చినప్పటికి రాజ్యాంగం సరైన పదాన్ని చూపి ఆ సవాలుకు పరిష్కారం కనుగొనేలా చూపిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ఈ కాలంలో ఎమర్జెన్సీ వంటి అనేక క్లిష్ట సమయాలు వచ్చినప్పటికి రాజ్యాంగం ఆ సవాళ్లను కూడా ఎదుర్కొగలిగిందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. రాజ్యాంగం శక్తి బలం కారణంగానే జమ్మూ కాశ్మీర్ లో దాన్ని పూర్తిగా అమలు

చేయగలిగామని ఆయన చెప్పారు. జమ్మూ కాశ్మీర్ లో ఈవేళ తొలిసారిగా రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకున్నారని ప్రధానమంత్రి ఈ సందర్భంగా తెలియజేశారు.

NSD

CS:

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా దేశ పరిపాలనా విధానాలను రూపొందించడంలో రాజ్యాంగం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో జీఏడీ ప్రోటోకాల్ విభాగం డైరెక్టర్ వెంకట్ రావు, అదనపు కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

PN

SEETHAKKA:

భారత రాజ్యాంగానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అపారమైన కృషి చేశారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. నేడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ములుగు పట్టణంలో బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మంత్రి నివాళులర్పించారు. కులం, మతంతో సంబంధం లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛకు హామీ కల్పించే రాజ్యాంగాన్ని రక్షించుకోవడం చాలా ముఖ్యమని చెప్పారు.

PTC, MDK

BANGLADESH:

బంగ్లాదేశ్లో హిందువులు ఇతర అల్ప సంఖ్యాక వర్గాల భద్రత ఉండేలాగా చూడాలని మన దేశం బంగ్లాదేశ్ ను కోరింది శాంతియుతంగా సమావేశాలు జరిపేందుకు భావ ప్రకటనకు వారికి కలహక్కును కాపాడాలని కూడా మన దేశం విజ్ఞప్తి చేసింది. బంగ్లాదేశ్ సమ్మేళిక సనాతన జాగారన్ ప్రతినిధి జ్యోతి చిన్మయ కృష్ణ దాస్ అరెస్టు బెయిల్ నిరాకరణ గురించి ప్రస్తావిస్తూ మన దేశం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. బాంగ్లాదేశ్లో తీవ్రవాద శక్తులు హిందువులు ఇతర అల్ప సంఖ్యాక వర్గాలపై అనేక దాడులు నిర్వహించాయని పిటిసి వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియజేసింది. అనేక చోట్ల అల్ప సంఖ్యాక వర్గాల ఇళ్లకు నిప్పంటించడం దోపిడీ చేయడం వారి వ్యాపారాలను ధ్వంసం చేయడంతో పాటు ఆలయాలు దేవత మూర్తులను అపవిత్రం చేయడం ధ్వంసం చేయడం అనే చోట్ల జరిగినట్లు సాక్షాదారాలున్నయని మంత్రిత్వ శాఖ చెప్పింది ఇటువంటి నేరాలకు పాల్పడ్డ వారు నిరాటంకంగా స్వేచ్ఛగా తిరుగుతూ ఉంటే శాంతియుతమైన సమావేశం జరిపి న్యాయమైన డిమాండ్లు చేస్తున్న ఒక మత నాయకుడిని అరెస్టు చేయడం తీవ్ర ఆరోపణలు చేయడం దురదృష్టకరమని మన దేశం పేర్కొంది. బంగ్లాదేశ్లో చిన్మయ కృష్ణ దాస్ బ్రహ్మచారి అనుచరులు భక్తుల  పైన అంతకుముందు పోలీసులు భద్రత సిబ్బంది లాఠీ చార్జ్ చేశారు. చిట్టగ్యాంగ్ మ్యాజిస్ట్రేట్ కొట్టు బయట తమ నాయకుడిని విడుదల చేయాలని కోరుతూ ఇస్కాన్ ఆలయ భక్తులు అనుచరులు ధర్నా చేస్తుండగా వారిపై పోలీసులు లాటి చార్జ్కి పాల్పడ్డారు అంతకుముందు చిట్టగాంగ్ పెట్రోపాలిటన్ కోర్టు చిన్మయ ప్రభువు కి బెయిల్ నిరాకరించి జైలుకు పంపవలసిందిగా ఆదేశించింది. చిట్ట గాంగ్ వెళ్లేందుకు ఢాకాలో విమానాశ్రయానికి చేరుకున్న చిన్మయ ప్రభువుని DHAKA పోలీసులు నిన్న అరెస్టు చేశారు. బంగ్లాదేశ్లో అల్పసంఖ్యాక వర్గాల భద్రత హక్కులు కోరుతూ ఇస్కాన్ పుండరీక ధామంకి చెందిన చిన్మయ కృష్ణ దాస్ బంగ్లాదేశ్ సమ్మిళిత సనాతన జ్యోట్ కొంతకాలంగా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తూ ఎనిమిది సూత్రాల డిమాండ్లను పేర్కొన్నాయి. చిన్మయ ప్రభు అరెస్టుతో వేలాది మంది హిందువులు అనేక చోట్ల నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. కొంతమందిని గాయపరిచారు.

NSD

EC-RS BYPOLL:

ఆరు రాజ్యసభ స్థానాలకు ఉప ఎన్నికలను ఎన్నికల కమిషన్ ఈరోజు ప్రకటించింది వాటిల్లో మూడు స్థానాలు ఆంధ్ర ప్రదేశ్ లోనూ ఒడిశా పశ్చిమ బెంగాల్ హర్యానాలో తలొక స్థానము ఉన్నాయి ఈ ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ డిసెంబర్ మూడవ తేదీన వెలువడుతుంది ఆ నెల పదవ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చు పోలింగ్ ఓట్ల లెక్కింపు డిసెంబర్ 20వ తేదీన జరుగుతాయి ఆంధ్రప్రదేశ్ లో వెంకటరమణ రావు మోపిదేవి బీడా మస్తాన్ రావు యాదవ్ రాగా కృష్ణయ్య రాజీనామా చేయడంతో ఏ ఉప ఎన్నికలు అవసరమయ్యాయి.

NSD

METRO RAIL:

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ పనులు వచ్చే ఏడాది జనవరి మొదటి వారం నుంచి ప్రారంభం కానున్నాయి. మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎస్ రెడ్డి ఈరోజు హైదరాబాద్‌లో విలేకరులకు ఈ విషయం తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంలో 24 వేల కోట్ల రూపాయలకు పైగా వ్యయంతో 76 కిలోమీటర్ల రైల్వే లైను రెండవ దశలో ఐదు కారిడార్‌లను చేపట్టనున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 18 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం, 48 శాతం నిధులను అప్పుల ద్వారా సమకూరుస్తారని, 4 శాతం మాత్రమే పిపిపి విధానంలో ఉంటుందని వివరించారు. మొత్తం ఫేజ్-IIలో విమానాశ్రయానికి సమీపంలో 1.6 కి.మీ మాత్రమే భూగర్భ కారిడార్ ఉంటుందని ఎన్‌వీఎస్ రెడ్డి తెలిపారు.

ఎలివేటెడ్ కారిడార్ మార్గంలో 11 వందల ఆస్తులు మినహా మిగిలినవన్నీ ప్రభుత్వ ఆస్తులేనని అన్నారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టు రేపటితో ఏడేళ్లు పూర్తి చేసుకుంటుంది. ఇది PPP మోడ్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద మెట్రో రైలుగా విలక్షణమైన గుర్తింపును కలిగి ఉంది.

MSL

BANDI:

జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ - JNJHS కి కేటాయించిన ఇళ్ల స్థలాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విచారం వ్యక్తం చేశారు. కోర్టు నిర్ణయాన్ని గౌరవించవలసి ఉంటుందని బండి సంజయ్ ఈరోజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరిస్థితికి కారణం గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. ఇరు పార్టీల నిర్లక్ష్యం, ఇప్పుడు వెలువడిన సుప్రీంకోర్టు తీర్పుతో జర్నలిస్టులు, వారి కుటుంబాలు నష్టపోయారని బండి సంజయ్ అన్నారు.

PN

COAL MINISTRY:

బొగ్గు గనుల ప్రాంతాల సేకరణ అభివృద్ధి సవరణ బిల్లులో ప్రతిపాదించిన సవరణలపై ప్రజల స్పందనను కోరుతూ బొగ్గు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన చేసింది. ప్రజలతో సంప్రదింపు జరిపే ప్రక్రియలో భాగంగా కోల్ బేరింగ్ ఏరియాస్ సవరణ బిల్లు పైన తమ అభ్యంతరాలను సలహాలను సూచనలను తెలియజేయాలని మంత్రిత్వ శాఖ ప్రజలను కోరింది. మంత్రిత్వ శాఖకు చెందిన వెబ్ సైట్ లో ముసాయిదా బిల్లును అప్లోడ్ చేశారు.

NSD

GEO SPATIAL:

జియో స్పేషియల్ డేటాను ప్రజలకు సేవల్లో మెరుగుదలకు ఉపయోగిస్తున్నట్లు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. భారత మండపంలో ఈరోజు 13వ యునైటెడ్ నేషన్స్ భౌగోళిక జియో స్పెషల్ సమాచార నిర్వహణ ఆసియా పసిఫిక్ ప్రాంతీయ సదస్సులు మాట్లాడుతూ మంత్రి ఈ విషయం చెప్పారు జియో స్పెషల్ డేటా డిజిటల్ వేదికలను ఇతర డిజిటల్ పాలన వ్యవస్థలతో సమ్మిళితం చేసి మరింత పారదర్శకత

అందుబాటు మెరుగైన నిర్ణయాలు తీసుకునే వ్యవస్థను అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు. ఈ రంగంలో సంస్కరణలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని జాతీయ జియో స్పెషల్ విధానాన్ని ప్రవేశపెట్టిందని కూడా డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఈ  సామర్థ్యాలను పెంచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు.

NSD

PAKISTAN ARMY DEPLOYMENT:

పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాదులో పాకిస్తాన్ లహరి కే ఇన్సాఫ్ కార్యకర్తలకు, భద్రతలకు మధ్య హింసాత్మకమైన ఘర్షణలు జరిగి ఆరుగురు మరణించడంతో పాకిస్తాన్ సైన్యాన్ని మొహరించారు. ఇస్లామాబాదులో సైన్యా నిరంగంలోకి దించినట్లు ఆంతరంగిక వివారాల మంత్రిత్వ శాఖ ఈరోజు ప్రకటించింది. తాజాగా జరీచేసిన ఆదేశాల ప్రకారం భద్రత సిబ్బంది దుండగులపైన కఠిన చర్య తీసుకోవాలని అవసరమైతే కనిపిస్తే కాల్చివేత వంటి చర్యలు కూడా తీసుకోవచ్చునని ఆదేశించారు. పాకిస్తాన్ ఆంతరంగిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం సైన్యం శాంతిభద్రతలు కాపాడేందుకు అవసరమైన చోటల్లా కర్ఫ్యూ విధించే అధికారం కూడా ఇచ్చారు. ప్రభుత్వానికి పాకిస్తాన్ తెహరి కే ఇన్సాఫ్ నాయకులకు మధ్య రెండవ దఫా చర్చలు కూడా విఫలం కావడంతో మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ అనుచరులు రాజధానిలో నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తుండగా ఘర్షణలు చోటుచేసుకున్నాయి.

NSD

SYED MODI TOURNAMENT:

లక్నోలో ఈరోజు ప్రారంభమైన సయ్యద్ మోడీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2024లో పివి సింధు లక్ష్య సేన్ టాప్ సీడ్ క్రీడాకారులుగా ఆడుతున్నారు. సయ్యద్ మోడీ

ఇండియా ఇంటర్నేషనల్ పోటీని బి డబ్ల్యు ఎఫ్ సూపర్ 300 పోటీగా పరిగణిస్తారు. బాబు బనారస్ దాస్ ఇండోర్ స్టేడియంలో బ్యాడ్మింటన్ కోర్టులో అన్ని మ్యాచ్లు జరుగుతాయి.

NSD

EVE PREZ CONSTITUTION DAY (CAPSULE)

President Droupadi Murmu has urged citizens to imbibe the ideals of the Constitution in their behavior, fulfill their fundamental duties, and work towards achieving the national goal of a developed India by 2047. Addressing a grand event organized at the Central Hall of Samvidhan Sadan in New Delhi to mark Constitution Day today, President Murmu described the Indian Constitution as a living and progressive document through which the country is achieving the goals of social justice and inclusive development. A Report:-

*The President said, as per the Constitution, it is the duty of the Executive, Legislative and Judiciary to work together to make the lives of common people comfortable. The President said ideals of justice, liberty, equality and fraternity mentioned in the Preamble of the Indian Constitution give opportunities to citizens to prosper and take care of each other in the society. Lauding the passing of Nari Shakti Vandan Adhiniyam related to reservation for women in the Lok Sabha and State assemblies, she said it has created a new era of women empowerment.*

*In his address Vice-President Jagdeep Dhankhar said India thrives with remarkable economic growth, robust infrastructure, widespread digital adoption and all these are getting international recognition. He added that these achievements are vindication that the Constitution has effectively anchored Indian democracy.*

*In his address, Lok Sabha Speaker Om Birla said the Indian Constitution is the result of years of penance, sacrifice, ingenuity and strength of people of the country. Mr. Birla appealed to the Parliamentarians to follow the tradition of constructive and dignified debates set by the Constituent Assembly.*

*During the event, the President released a commemorative Coin and*

*a Stamp dedicated to the 75th anniversary of adoption of the Constitution of India. The President also led the ceremonial reading of the Preamble of Indian Constitution. Prime Minister Narendra Modi, Union Ministers, Leaders of Opposition in both Lok Sabha and the Rajya Sabha, Members of Parliament and other dignitaries attended the event. With Diwaker and Jeevan, Anupam Mishra, Akashvani News, Delhi.*

<><>

DIWAKER/JEEVAN/ANUPAM/1915 HRS

PM-CONSTITUTION DAY

Prime Minister Narendra Modi has said that the Constitution has lived up to every expectation and need of the country and it is the guiding light for citizens. He was addressing the Constitution Day celebrations at Supreme Court this evening. Mr Modi said, the Constitution is the guide of the nation's present and also the future. He said, over the last 75 years, whatever challenges have come before the nation, the Constitution has shown the right path to find a resolution to that challenge. The Prime Minister said, during this period, a time like emergency also came, and the Constitution faced this challenge as well. Mr Modi said, it is due to the power of the Constitution that, today, it has been implemented completely in Jammu and Kashmir. For the first time today, the Constitution Day was celebrated in Jammu and Kashmir.

EC-RS BYPOLL

The Election Commission today announced bypolls to six Rajya Sabha seats. Three seats are from Andhra Pradesh, and one each from Odisha, West Bengal, and Haryana. The notification for the bypolls will be issued on 3rd December, and nominations can be filed until the 10th of the month. Polling and counting will be held on 20th December. The seats are vacant due to the resignation of Members Venkataramana Rao Mopidevi, Beeda Masthan Rao Yadav, and Ryaga Krishnaiah from Andhra Pradesh, Sujeet Kumar from Odisha, Jawhar Sircar from West Bengal, and Krishan Lal Panwar from Haryana.

<><>

COAL-AMENDMENT BILL

The Ministry of Coal has invited comments and feedback from the public on the draft amendments proposed in the Coal Bearing Areas (Acquisition and Development) Amendment Bill, 2024 as part of its public consultation exercise. The Coal Bearing Areas (Acquisition and Development) Amendment Bill, 2024, along with a statement tabulating the existing provisions proposed to be amended and the corresponding proposed amendments, has been uploaded on the Ministry's website (coal.nic.in). Comments on the draft bill can be sent via email to dk.solanki@nic.in and arvind.kumar70@nic.in.

PRIYA/ANUPAM/1540 HRS

## PAKISTAN ARMY DEPLOYMENT

In Pakistan, the army has been called in for deployment after the death of at least six security personnel in violent clashes with thousands of protesters of the Pakistan Tehreek-e-Insaf (PTI) party in Islamabad. The Interior Ministry today announced the deployment of the army.

As per the latest directives, authorities have issued stringent orders to security personnel to take decisive action against miscreants and even use extreme measures, including shooting any rioter if necessary. The notification issued by the Pakistan Interior Ministry also authorizes the army to impose a curfew whenever it deems fit to maintain law and order.

The move comes amid the escalating security situation in Islamabad and the failure of the second round of talks between the government and PTI leaders, as supporters of former Prime Minister Imran Khan continued to march toward the capital's D-Chowk.

Violent clashes between PTI protesters and security forces have led to security personnel deaths, including two police officers and four Pakistani Rangers. The situation escalated after a PTI protester's vehicle rammed into Rangers on the Islamabad-Srinagar Highway, killing them.

<<<>>>

## SYED MODI TOURNAMENT

PV Sindhu and Lakshya Sen will be the top Indian players in action at the Syed Modi International 2024 badminton tournament, which began today in Lucknow. The Syed Modi India International 2024 is a BWF Super 300 event. All matches will be played at the badminton courts of the Babu Banarasi Das Indoor Stadium, and the tournament will conclude on the 1st

of next month. The Indian badminton challenge in the women's singles will be led by two-time Olympic medallist PV Sindhu, while Paris 2024 Olympics semi-finalist Lakshya Sen will be the top-ranked Indian men's player in singles. Meanwhile, the Asian and Commonwealth Games gold medallist duo of Satwiksairaj Rankireddy and Chirag Shetty has withdrawn from the tournament.

<<<>>>